

పెద్దపల్లి : ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



సుల్తానాబాద్ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలతారెడ్డి



జూలపల్లి : మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

# పెద్దపల్లిలో ఎగిరేది గులాబీ జెండానే

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి : బీఆర్ఎస్ లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 31: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మండలం రాములపల్లి గ్రామానికి చెందిన డీఎస్పీ పార్టీకి చెందిన ఆరెపల్లి రాకేశ్, కల్లెపల్లి సాగర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు శనిగారం రాము, ఆవునూరి బాలకృష్ణ, మారుపాక పృథ్వీరాజ్, బోదాసు శేఖర్, అఖిల్, అఖిలేష్, అభి, అజయ్, శనిగారం అన్వేశ్, మారుపాక రవి కిరణ్, మారుపాక వినయ్, రాజేశ్, కాంపెల్లి శ్రీను, శ్రీకాంత్, అరుణ్, నాగరాజు, నిఖిల్, కార్తీక్, వేణు, రవికాంత్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్ పడాల అజయ్, సూర శ్యామ్, ములుగూరి అంజయ్య, కొయ్యడ అరుణ్, శివ పాల్గొన్నారు.

**కారు జోరు... ప్రచార హోరు**

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తరపున మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం పక్కా అని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 35వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అదే వార్డులో కౌన్సిలర్ దేవనంది రమాదేవి గడప గడపకు బీఆర్ఎస్ నినాదంతో ప్రచారం చేశారు. 20వ వార్డులో కౌన్సిలర్ రేవెల్లి స్వామి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందించారు. 24వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు బొంకూరి నరేందర్, బొంకూరి కైలాసం, యూత్ అధ్యక్షులు బొంకూరి మధు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాంసాని నరేశ్ బాబు, నాయకులు దేవనంది దేవరాజ్, నవీన్, సోహెల్, నరేశ్, గాలిపెల్లి పద్మ, కవిత అశ్విని, సాగర్ సంతోష్, జయదేవ్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 31: పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని శాంతినగర్, ఐటీఐ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ అనిత, పులి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, షేక్ ఇమ్రాన్, హిమవల్లి, మల్లేశ్, శ్రీను, నవీన్, దుర్గయ్య, నాగరాజు, సదయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కు అండగా నిలవండి**

సుల్తానాబాద్, అక్టోబర్ 31 : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలతా రెడ్డి కోరారు. 4వ వార్డు జవహర్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతా రమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికాశ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, తాళ్లపెల్లి మనోజ్‌గౌడ్, కౌన్సిలర్లు అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, కూకట్ల గోపి, గొట్టం మహేశ్, పల్ల సురేశ్, తిప్పారపు దయాకర్, సాజిద్, పెగడ శ్యామల పరశురాములు, నీతారెడ్డి, పొన్నమనేని స్వరూప, కనవేని సతీశ్, వేయికండ్ల నరేందర్, బండి సంపత్‌గౌడ్, సాజిద్, వాహిద్, రఫిక్, గెల్లు ముత్యాలు తదితరులున్నారు.

**భారీగా చేరికలు**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని జవహర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పెగడ శ్యామల పరశురాములు, ఆడెపు అంబదాసు మరో 100 మంది మహిళలు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**మూడోసారి గెలిపించాలి**

జూలపల్లి, అక్టోబర్ 31 : ప్రతి కార్యకర్త కష్టపడి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకోవాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ కోరారు. నాగులపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. నాగులపల్లిలో వంద శాతం సీసీ రోడ్లతోపాటు, గ్రామానికి రెండు వైపులా తారురోడ్లు నిర్మించారని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాజేశం, నాయకులు లక్కాకుల శ్రీనివాస్, కందుకూరి వెంకటయ్య, మల్లారపు అంజయ్య, అమిరిశెట్టి గంగయ్య, లక్కాకుల నర్సింగం, తోట మదయ్య, అమిరిశెట్టి సంజీవ్ పాల్గొన్నారు. కాచాపూర్‌లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, మాజీ సర్పంచులు అడప లక్ష్మణ్, బట్టు సంజీవ్, నాయకులు గండు మల్లారెడ్డి, కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కాసర్ల రాజ్‌కుమార్, పాలకుర్తి అంజయ్య, నారగోని శంకరయ్య, కంది మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, పూరెల్లి గంగయ్య, మద్దెల స్వామి, గండు భగవంతరావు, గడ్డమీద శ్రీనివాస్, కల్లెపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్ పాల్గొన్నారు.

**కాల్వశ్రీరాంపూర్‌లో..**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్31: కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి, పెగడపల్లి, కూనారంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి దాసరి మనోహర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సైనికునిల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జెట్టి దేవేందర్, నాయకులు కూకట్ల నవీన్, తొట్ల శ్రీనివాస్, కరబూజ శ్రీనివాస్, రమణారెడ్డి, కుంభం రాజు, రవీందర్, సమ్మయ్య, ఎల్కపెల్లి చంద్రయ్య, కవ్వంపెల్లి సతీశ్, కారుకూరి సత్యనారాయణ, ఎంబాటి తిరుపతి, శ్యాం , జంగ స్వామిరెడ్డి, గోలి సత్యనారాయణరెడ్డి, సుముఖ సత్యనారాయణ రెడ్డి, కేంద్రం, చంద్రమౌళి, అడ్డగుంట శంకర్, సాయిలు, అయిత రాములు , బోట్కు రవీందర్ పాల్గొన్నారు.



పెద్దపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాల్వశ్రీరాంపూర్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న సర్పంచ్



పెద్దపల్లి టౌన్: ప్రచారం చేస్తున్న నాయకులు



సుల్తానాబాద్ : పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

**మ్యానిఫెస్టో పత్రాలు పంచుతూ**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 31: మండలంలోని తుర్కలమద్దికుంటలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ ఇంటింటికీ ప్రచారం చేశారు. అందుగులపల్లి, రాగినేడు, బొంపల్లి, పెద్దకల్వల గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తంగెళ్ల జయప్రద సంజీవరెడ్డి, కారె శారద శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీలు పందిల్ల లక్ష్మణ్, జక్కుల రుక్కమ్మ లక్ష్మీనారాయణ, నాయకులు గుర్రాల వీరేశం, బండారి భూమయ్య, నవీన్‌రెడ్డి, పెగడ శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

ఓదెల, అక్టోబర్ 31: ఓదెల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కునారపు రేణుకా దేవి అధ్యక్షతన మంగళవారం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి చాలా వరకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాలేదు. పలు సమస్యలను ఎంపీటీసీ జీల తిరుపతి సభ దృష్టి తీసుకువచ్చారు. ఓదెలలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను కూల్చడంతో మిషన్ భగీరథ నీరు గ్రామస్తులందరికి అందడం లేదని ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి అధికారులకు తెలియజేశారు. కొలనూర్‌లో కరంట్ పోల్స్ వేసి ఏళ్లు గడుస్తున్న వైర్లు వేయడం లేదని సర్పంచ్ సామ మణెమ్మ పేర్కొన్నారు. వచ్చే సోమవారం నుంచి రైతుల ధాన్యం కొనుగోలును ప్రారంభించనున్నట్లు ఏపీఎం లతామంగేశ్వరి తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించవద్దని కోరారు. వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో అబ్దుల్ వాజిద్, ఎంపీటీసీలు తిప్పారపు శారద, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి వివాదానికి శాశ్వత పరిష్కారం



స్థల పరిశీలన చేస్తున్న ఏసీపీ, పోలీసులు

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్31: జమ్మి వివాదానికి పోలీసులు శాశ్వత పరిష్కారం చూపారు. జమ్మి జరిగే స్థలానికి కులసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గు పోయించారు. కాల్వశ్రీరాంపూర్‌లోని నీలకంఠ చెరువు సమీపాన గ్రామస్తుల ఆధ్వర్యంలో దసరా రోజు శమీ పూజ నిర్వహిస్తున్నారు. జమ్మి నిర్వహించే స్థలం చుట్టూ ఓ వర్గం కంచె ఏర్పాటు చేసింది. ఈ వివాదం ముదరడంతో ఈ సంవత్సరం అక్కడ శమీ పూజల చేయలేదు. దీంతో పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్ క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. కుల సంఘాల నాయకులు, గ్రామస్తులను పిలిపించి మాట్లాడారు. కుల సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జమ్మిజరిగే స్థలానికి ముగ్గు పోయించి, హద్దులు ఏర్పాటు చేశారు. ఇక నుంచి దసరా పండుగ సందర్భంగా గ్రామంలో అందరు కలిసిమెలసి పండుగ జరుపుకోవాలని సూచించారు. ఇక్కడ సీఐలు కే జగదీశ్, అనిల్, ఎస్ఐ టీ శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.